# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

- ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి ఎం వీ మధుసూదన్
- ఉద్యాన శాఖలో మహిళా దినోత్సవ వేడుకలు
- మహిళా ఉద్యోగులకు ఘనంగా సన్మానం..

5



కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

శనివారం 08 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# పంటలు ఎండిపోకుండా నీటి సరఫరా చేయాలి



- రాష్ట్ర మంత్రి పొంగులేటి

కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి

ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సాగు, త్రాగునీటి సరఫరా, మున్నేరు రిటైనింగు వాల్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రోడ్డు మరమ్మతు, అభివృద్ధి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు వేసిన పంటలో ఒక్క ఎకరం కూడా ఎండి పోవద్దని, పంట పొలాలకు అవసరమైన నీరు ప్రణాళికాబద్ధంగా రైతులకు అందించాలని మిగతా 2లో..

# సంచార చేపల విక్రయ వాహనం పంపిణీ...

- రాష్ట్ర మంత్రి పొంగులేటి
- 60 శాతం సబ్సిడీ తో ఇందిరమ్మ మహిళా శక్తి క్రింద పంపిణీ

3



# ఖమ్మం జర్నలిస్టు సంఘాల్లో అలజడి...

4

- పలువురి రాజీనామాల పర్వం
- త్వరలో భవిష్యత్ కార్యాచరణ





# మహిళా సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం..

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర..

4



## యువ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, కెరటం న్యూస్**

వికసిత భారత్ యువ పార్లమెంట్ కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వికసిత్ భారత్ యువ పార్లమెంట్ కు సంబంధించి, జిల్లా స్థాయి పోటీలకు ఖమ్మంలో గల కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలను నోడల్ సెంటర్ గా ఎంపిక చేశారని అన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో గల 18- 25 సంవత్సరాల వరకు గల యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని, సంబంధించి మార్చి 9వ తేదీ వరకు మై భారత్ పోర్టల్ లో అప్లై చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ చైర్మన్, కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వి. రమణారావు, జిల్లా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. శ్రీనివాస రావు, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఆఫీసర్ భానుచందర్, డా. ఎం. రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి

- **కాపాడి 108కి సమాచారం అందించిన పోతినేని**



**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు అదే సమయంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఎర్రుపాలెం వెళ్తున్నారు. రోడ్డుపై తీవ్రంగా గాయపడి ప్రమాదకర పరిస్థితులో ఉండటంతో పోతినేని సుదర్శన్ రావు తన కారుని వెంటనే ఆపి 108 కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి 108 వచ్చేవరకు ఉండి 108 లో ఆ వ్యక్తిని ఎక్కించి ప్రాణాలను కాపాడిన సంఘటన మండల పరిధిలోని రావినూతల, జానకిపురం గ్రామాల మధ్యలో శుక్రవారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం వైరా బీసీ కాలనీకి చెందిన కాశీమల్ల చార్లెస్ ఇటుక బట్టి కార్మికుడిగా పనిచేస్తున్నాడు. వైరా నుంచి తన మోటార్ సైకిల్ మీద కోదాడలో ఇటికబట్టి వద్దకు వెళుతున్నాడు. అయితే మండల పరిధిలోని జానకిపురం - రావినూతల మధ్య ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ కి బ్రేకులు పడకపోవడంతో తనకు తానే రోడ్డుపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి సభ్యులు బండి రమేష్ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు.

# పంటలు ఎండిపోకుండా నీటి సరఫరా చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

అన్నారు. నాగార్జున సాగర్, పాలేరు రిజర్వాయర్లలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, నీరు వృధా కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. సాగునీరు విడుదల షెడ్యూల్ రైతులకు సమాచారం అందించాలని అన్నారు. భక్త రామదాసు, సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో భూసేకరణ పెండింగ్ బిల్లుల సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో మంజూరైన చెక్ డ్యాంలకు ప్రతిపాదనలు తయారు చేసి యూ.టి. ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశించారు. నీటిపారుదల శాఖకు సంబంధించి పనులు గ్రౌండింగ్ అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి 176 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని, భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరపాలని అన్నారు. భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ చేయాలని మంత్రి సూచించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రిటైనింగ్ నిర్మాణ పురోగతిని ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నిర్మాణ అప్డేట్స్ తనకు అందజేయాలని మంత్రి అన్నారు. మున్నేరు నదికి నిర్మించాల్సిన 17 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ లో 7 కిలోమీటర్ల మేర ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ప్రస్తుతం ఇక్కడ పనులు లక్ష్యాల మేరకు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరా ఇబ్బందులను పరిశీలించి క్షేత్ర వాస్తవిక నివేదిక అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఒక్క గ్రామంలో కూడా త్రాగునీటి ఇబ్బంది ఉందని వార్త రావద్దని, మిషన్ భగీరథ ద్వారా లేదా స్థానిక వనరుల ద్వారా త్రాగునీటి సరఫరా పటిష్టంగా అందేలా కార్యాచరణ అమలు చేయాలని మంత్రి అన్నారు. మద్దులపల్లి మార్కెట్ రోడ్డు అభివృద్ధి కోసం అవసరమైన భూసేకరణ త్వరగా పూర్తిచేసి రోడ్లు భవనాల శాఖ అధికారులకు సదరు భూమి అప్పగించాలని మంత్రి తెలిపారు. రోడ్డు నిర్మాణంలో ఎక్కడైనా పేదలు ఇండ్లు కోల్పోతే వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మంజూరు చేయాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల శాశ్వత మరమ్మత్తులు టెండర్లు చేపట్టి పనులు ప్రారంభించాలని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేని పేదలు ఎవరైనా ఉంటే వారికి చేయూత నిచ్చి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వివిధ శాఖల ఇఇ లు యుగంధర్, అనన్య, పుష్పలత, వాణిశ్రీ, డిఇ లు, ఏఇలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణికి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

త్రివేణి పాఠశాల అత్యున్నత విద్య ప్రమాణాలతో నిర్దిష్టమైన ప్రణాళికలతో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో మార్గ నిర్దేశకులుగా సుశిక్షితులైన అధ్యాపక బృందంతో రాణించినందుకు గాను ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎంపికలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన indian brilliant olympiad (IBO) వారు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను school of excellence awardతో త్రివేణి అధ్యాపక బృందమును సముచితంగా సత్కరించారు. ఈ కార్యక్రమ ంలో ముఖ్య అతిథిగా నాయుడు సత్యనారాయణ గారు హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గారు మరియు అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఇదే కార్యక్రమంలో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ నిర్వహించిన టాలెంట్





టెస్ట్ లో మ్యాథ్స్ సైన్స్ విభాగాల్లో త్రివేణి విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు మ్యాథ్స్ ఒలింపియాడ్లో ఏ.నందన్ మరియు సైన్స్ ఒలింపియాడ్ లో టి.డింపు డిస్ట్రిక్ట్ మెరిట్ అవార్డులను చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు మరిన్ని పోటీ పరీక్షల్లో పాల్గొని అవార్డులను పొందాలని తద్వారా తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు గారు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ సమావేశం

- **హాజరైన ఎంపి వద్దిరాజు రవిచంద్ర**



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు శుక్రవారం ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ ప్రముఖులతో సమావేశం య్యారు. ఏప్రిల్ నెలలో పార్టీ రజతోత్సవాలను ఘనంగా నిర్వహించడంలో భాగంగా జరిగిన ఈ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీలు దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థ సారథి రెడ్డి,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకరరావు, జగదీష్ రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి,జోగు రామన్న, వి.శ్రీనివాస్ గౌడ్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్,



మండలిలో పార్టీ నేత సిరికొండ మధుసూదనా చారి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత,తాతా మధు, దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,రసమయి బాలకిషన్, నాయకులు డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# సంచార చేపల విక్రయ వాహనం పంపిణీ...

- రాష్ట్ర మంత్రి పొంగులేటి
- 60 శాతం సబ్సిడీ తో ఇందిరమ్మ మహిళా శక్తి క్రింద పంపిణీ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**





6 లక్షల సబ్సిడీ తో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మహిళా లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయం వాహనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వ్యాపార యూనిట్ లను ఏర్పాటు చేసి మహిళల స్వావలంబన దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. అర్హులైన మహిళలకు 10 లక్షల రూపాయలు విలువ చేసే సంచార చేపల విక్రయం వాహనంను అందిస్తున్నామని అన్నారు. 6 లక్షల రూపాయల సబ్సిడీ, 3 లక్షల రూపాయలు లబ్ధిదారుని వాటా, లక్ష రూపాయల సెర్ప్ బ్యాంక్ లింకేజీ రుణాలతో ఇట్టి వాహనాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇట్టి యూనిట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పూణే స్టడీ టూర్‌లో పాల్గొన్న తోట దంపతులు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్పొరేటర్లకు పూణే స్టడీ టూర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్, మరియు కార్పొరేటర్లు పూణే నగరంలో పర్యటించి నగర అభివృద్ధి, సుందరీకరణకు చేపడుతున్న అంశాలను పరిశీలించారు. తదనంతరం, ముల ముత్త నదిని పరిశీలించి మురుగునీరు శుద్ధికరణకు చేపడుతున్న చర్యలను చూసి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన డివిజన్ కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ తోట లిదంపతులు మరియు శీలంశెట్టి దంపతులు పాల్గొనడం జరిగింది.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు: మాజీ ఎంపీ నామ

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో వారు తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారతకు విద్య, ఆర్థిక స్వావలంబన ముఖ్యమైనవి అని నామ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని, వారి ప్రగతికి సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నామ తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేసారని షీ టీమ్స్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, బతుకమ్మ చీరెలు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు, కళ్యాణ లక్ష్మీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత నాటి సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. మహిళా వ్యాపార వృద్ధికి వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు రాష్ట్రంలో మహిళల స్థాయిని పెంచాయని తెలిపారు. 17వ లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్‌లోనూ, బయటా బిఆర్ఎస్ ఎంపీలు పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం మహిళలు వ్యాపారం, క్రీడలు, పరిశోధనలు, రాజకీయాలు, సైన్యం వంటి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ తమ అసమాన ప్రతిభను ప్రదర్శిస్తున్నారని అన్నారు. సమాజంలో లింగసమానత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహిళలపై అణచివేత, వివక్ష రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు, ప్రజాసం ఘాలు, సామాజిక కార్యకర్తలు




మరింతగా ముందుకు రావాలన్నారు. తెలంగాణ లోని ప్రతి మహిళ బలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, వారి శ్రమ, త్యాగం, నిబద్ధత సమాజ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో, సమాన హక్కులను అందించడంలో సమాజం ముందుండాలని, అందరూ కలిసి మహిళా శక్తిని గౌరవించాల్సిన అవసరం ఉందని, మహిళలు అన్నిరంగాలలో రాణించినప్పుడే దేశం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మరొక్కసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు అన్ని రంగాల్లో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నానని నామ నాగేశ్వరరావు తెలిపారు.

## కుల వివక్ష దాడులను ప్రతిఘటిద్దాం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఖమ్మం జిల్లా వర్క్ షాప్ ఈనెల 11వ తేదీన ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు, ఈ వర్క్ షాప్ కి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు హాజరుకానున్నట్లు కేవీపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎన్నెస్పి క్యాంపు లోని సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళు గడుస్తున్నప్పటికీ నేటికీ సమాజంలో కుల వివక్ష దాడులు కొనసాగడం అత్యంత విచారకరమని వారు పేర్కొన్నారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలన కొరకు మహనీయుల స్ఫూర్తితో రానున్న కాలంలో పెద్ద ఎత్తున సామాజిక పోరాటాలు నిర్వహించుటకై భవిష్యత్ కార్యాచరణను రూపొందించుటకై ఖమ్మంలో ఈ నెల 11న జరుగుతున్న జిల్లా వర్క్ షాప్ కు జిల్లాలోని అన్ని మండలాల నుండి సామాజిక కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, పాపిట్ల సత్యనారాయణ, బొట్ల సాగర్, కొమ్ము శ్రీను, నకరికంటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల మహిళల హక్కులు పరిరక్షించాలి

- ప్రముఖ వైద్యురాలు యలమంచిలి నాగమణి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**






అట్టడుగు వర్గాల మహిళల హక్కులు పరిరక్షించబడాలని ప్రముఖ వైద్యురాలు ఎలమంచిలి నాగమణి అన్నారు. శుక్రవారం నాడు స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు వారి వారి రంగాల్లో ఏ స్థాయిలో కూడా తమ హక్కులను కోల్పోవద్దని, పరిస్థితులు అధిగమించేలా ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఆడపిల్లలు, మహిళలపై జరిగే దురాచారాలు, గృహ హింస, లైంగిక వేధింపులు, అకృత్యాలపట్ల ఐక్యంగా పోరాడాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అణచివేత పెరిగిపోయిందని, వారి హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. రాజ్యాంగంలో మనువాదాన్ని చొప్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. నయా ఫాసిస్ట్ విధానాలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, మాచర్ల భారతి, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ, పి రమ్య, నాయకులు షేక్ బేగం, అమరావతి, తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులకు మద్దతు ధర చెల్లించాలి

- సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి, మడుపల్లి..



చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలో రాయలవీరయ్య భవన్ లో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఏ ఒక్కటి కూడా పూర్తి చేయకపోగా ప్రజలను మోసపుచ్చుతున్నారే తప్ప, ఏ ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. అంతేకాకుండా అన్నం పెట్టే రైతుకు సున్నం పెట్టమన్న సందగా రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించకుండా దళారుల చేతిలో మోసపోయే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుంది అన్నారు. రైతు పండించిన మిర్చి ధరలకు ఒకప్పుడు కింటాకు 25 వేల రూపాయలు ధర పలకగా ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 14 వేల రూపాయలు మాత్రమే చెల్లించడం వల్ల రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాక మండలంలో చాలామంది రైతులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు మనం చూసామన్నారు. ఈ రైతు ఆత్మహత్యలు ఇలాగే కొనసాగితే రాష్ట్రం అల్ల కుల్లాలం అయితదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు పండించిన మిర్చి పంటకు కనీసం 25 వేల రూపాయలు మద్దతు ధర చెల్లించాలని కోరారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపట్టి పోరాటాలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, మండల కమిటీ వత్సవాయి జానకి రాములు, నన్నక్క కృష్ణమూర్తి తోటకూరి వెంకట నరసయ్య,మద్దిని బసవయ్య,గడ్డం కోటేశ్వరరావు, దేశ బోయిన ఉపేందర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పోరాట ఫలితమే మూడు బిల్లుల ప్రకటన : ఎంపీ వద్దిరాజు

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్స్ కల్పిస్తూ శాసనసభలో మూడు వేర్వేరు బిల్లులు ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం బీఆర్ఎస్ పోరాటాల ఫలితమేనని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బీసీల న్యాయమైన హక్కులు, జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారంలో వాటా సాధనకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పోరాటానికి ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. కులగణన సర్వే అశాస్త్రీయంగా జరిగిందని, నివేదిక తప్పులతడకగా ఉందని తమ పార్టీ లెక్కలతో సహా నిరూపించడంతో ప్రభుత్వం రీసర్వేకు అంగీకరించడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. బీసీలకు అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలంటూ, రాష్ట్ర మంత్రిమండలిలో సముచిత స్థానం లభించకపోవడంపై నిలదీయడం, కామారెడ్డి డిక్లరేషన్ అమలునకు బీఆర్ఎస్ పట్టుపట్టడంతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అసెంబ్లీలో కేవలం బిల్లులు ప్రవేశపెట్టి చేతులు దులుపుకోవడంతోనే సరిపెట్టకుండా, వాటి అమలునకు కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో పార్లమెంటులో కొట్లాడితే తమ పార్టీ మద్దతునిస్తుందని ఎంపీ వద్దిరాజు చెప్పారు. అదేవిధంగా, కేంద్రంపై మరింత వత్తిడి పెంచి ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయించాలని, రాష్ట్ర మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న 6 పదవులను బీసీలకిచ్చి ప్రాధాన్యత కలిగిన శాఖలు కేటాయించాలని ఎంపీ రవిచంద్ర కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.

# ఖమ్మం జర్నలిస్టు సంఘాల్లో అలజడి...

- పలువురి రాజీనామాల పర్వం
- త్వరలో భవిష్యత్ కార్యాచరణ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా, ఇళ్ల స్థలాల సాధన లక్ష్యంగా జర్నలిస్టులంతా ఐక్యం కావాలని పలువురు జర్నలిస్టులు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో టీయూడబ్ల్యూజే( ఐజేయు), టీయూడబ్ల్యూజే హెచ్143 యూనియన్లకు చెందిన పలువురు జర్నలిస్టులు ఆయా యూనియన్లకు శుక్రవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా యూనియన్ నాయకులుగా చలామణి అవుతున్న వారు జర్నలిస్టుల జీవితకాల ఇళ్ల స్థలాల సాధన ముందుకు సాగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సొసైటీ పేరుతో ఇంకా మోసం చేస్తూ పాత్రికేయులను ఏమారుస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు, అధికారులు, న్యాయ స్థానాలు సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం సాధ్యపడదు అని తేల్చి చెప్పినప్పటికీ నాయకులు అమాయకులైన జర్నలిస్టులను మోసం చేస్తూ పబ్బం గడుపుకుం టున్నారని వివరించారు. అలాంటి వారి పక్కన





ఉండి తోటి జర్నలిస్టులకు అన్యాయం చేసే ప్రక్రియలో భాగస్వాములం కాదలుచుకోలేదని తేల్చి చెప్పారు. వారి మోసాలను ఎండగట్టేందుకు యూనియన్లకు రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి జర్నలిస్టుల రక్షణ, సంక్షేమం, చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని చెప్పారు. రాజీనామా చేసిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ ఖదీర్ (వి6), దువ్వా సాగర్ (దిశ), కూరాకుల గోపి ( జనం సాక్షి), రాంపూడి నాగేశ్వరరావు(టీవీ 5), మానుకొండ రవికిరణ్( హెచ్ఎంటీవీ ), ఆవుల శ్రీనివాస్ ( సివిఆర్), మారెడ్డి నాగేందర్ రెడ్డి( జర్నలిస్ట్ టీవీ ), జి.యాకేష్ (జీ న్యూస్), కొమెర వెంకటేశ్వర్లు(వి 5), వెగినాటి మాధవరావు( మనమే సాక్ష్యం), ఆర్,అయ్యప్ప (6టీవీ ), ఎం సంజీవరావు( ఆజ్ తక్, ఇండియా టుడే), షేక్ సుభాన్( జనం సాక్షి), దగ్గుపాటి మాధవ్ రావు ( బి ఎన్ బి ), నాయుడు రామకృష్ణ (మహాన్యూస్ ), నలుబోల మధు శ్రీ ( ఆకాష్ జ్యోతి), కిరణ్ (వి 6), కెమెరా మేన్స్, అర్షద్ ఖాన్ (వి 6), ఫయాజ్ (ఐన్యూస్ ), యూసఫ్( డిడి న్యూస్ ), యకుబ్ పాషా ( మహా న్యూస్ ), గణేష్ ( హెచ్ఎంటీవీ ), శరత్ (జీ న్యూస్ ), సతీష్ (6టీవీ ), జాకిర్ (సీనియర్ వీడియో జర్నలిస్ట్ ), హరిప్రసాద్ ( డిఎన్బి న్యూస్ ), గుత్తికొండ నరేష్( సేన), నూకల రామచంద్ర మూర్తి ( దిశా), పెరుమాళ్ళపల్లి నాగార్జున( దిశా), సయ్యద్ అంజాద్ ( దిశా ), మహమ్మద్ రియాసతుల్లా (మున్సిఫ్), షేక్ జానీ పాషా( రూలింగ్ వన్, డక్కన్ విజన్), రంగా నాగేశ్వర రావు( సివిఆర్ ), ఉపేందర్ (దిశ), అన్సార్ పాషా (స్వేచ్ఛ), బెల్లంకొండ రాజేంద్రప్రసాద్( ఐ డ్రీమ్), దేవేందర్ (ఆర్ టీవీ), ఇంద్రసేన (ఉప్పెన), అశోక్ (యువగళం ), రవి( ఏబీఎన్ కెమెరామెన్) తదితరులు ఉన్నారు.

# మహిళా సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం..

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర..

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మహిళల భద్రత, సంక్షేమం, సాధికారత, చట్టసభలలో 33శాతం రిజర్వేషన్స్ కల్పనకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు. మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలు, దాడులను అరికట్టేందుకు షీటీమ్స్ ఏర్పాటు చేసి పకడ్బందీగా అమలు పర్చారన్నారు. ఆడబిడ్డలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు, బాల్య వివాహాలను అరికట్టేందుకు పెద్ద సంఖ్యలో గురుకులాలను, మహిళా విశ్వవిద్యాలయాన్ని



నెలకొల్పారని, విదేశాలలో విద్యనభ్యసించేందుకు గాను 20లక్షల చొప్పున ఉచితంగా సాయమందజేశారని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మీ,షాదీ ముభారక్ పథకాలను ప్రవేశపెట్టి 1,00,116 రూపాయలను కేసీఆర్ ప్రభుత్వం ఉచితంగా అందజేయడం జరిగిందని వివరించారు.విద్యా, ఉద్యోగ రంగాలలో 33 శాతం రిజర్వేషన్స్ ను చిత్తశుద్ధితో అమలు చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.మహిళలకు చట్టసభలలో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ అసెంబ్లీలో కేసీఆర్ తీర్మానం చేయించమే కాక ప్రధాని నరేంద్రమోడీని కలిసి వినతిపత్రమివ్వడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. అదేవిధంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్షకు దిగి కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచారని ఆయన వివరించారు. పార్లమెంటులో ఓబీసీ బిల్లును ప్రవేశపెట్టి మహిళలతో పాటుగా చట్టసభలలో రిజర్వేషన్స్ అమలు పర్చాలని ఎంపీ రవిచంద్ర ప్రధాని నరేంద్రమోడీని కోరారు.

# మధిరలో పర్యటించిన రామసహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం, కెరటం న్యూస్

ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిలి గారు శుక్రవారం మధిరలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన తేనీటి విందుకు హాజరయ్యారు. విచ్చేసిన ఎంపీ కి డా.కోట రాంబాబు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఇటీవలే KVR హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభించిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మధిర రైల్వే గేట్ ప్రాంత పరిశీలన అనంతరం మధిర ప్రాంత ప్రజల



చిరకాల కోరిక అయిన రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం గురించి తెలుసుకొని...ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. గతంలో ఆగిపోయిన రైల్వే సర్వీసుల పునరుద్దరనపై రైల్వే మంత్రి తో మాట్లాడతానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, యన్నం కోటేశ్వరరావు, సభ్యులు అమరవాది సత్యనారాయణ రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, సత్యం బాబు, కటికల సీతారామి రెడ్డి, కర్నాటి రామారావు, యర్లగుంట రమేష్, చావలి రామరాజు, సంగయ్య, కపిలవాయి సత్యనారాయణ రాజు, లక్ష్మారెడ్డి, డేవిడ్, కోట జయరాజు, అక్కినపల్లి నాగేశ్వరరావు, కాశి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

- ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి ఎం వీ మధుసూదన్
- ఉద్యాన శాఖలో మహిళా దినోత్సవ వేడుకలు
- మహిళా ఉద్యోగులకు ఘనంగా సన్మానం..







ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

సమాజంలో సగభామైన మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి మధుసూదన్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖలో మహిళా ఉద్యోగులను శాలువా, బోకేలతోసన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఎంవీ మధుసూదన్ మాట్లాడు తూ... నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని విధాలుగా పోటీపడుతున్నారని అన్నారు. భూగర్భం నుండి అంతరిక్షం వరకు అన్ని వ్యవస్థల్లో రంగాలలో మహిళలు తమ సత్తా చాటుతున్నారని అంతా మనం గర్వించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా ప్రతినిధులుగా, ఉద్యోగులుగా, పాలకులుగా ఇలా అన్ని రంగాల్లో మహిళలు ఎక్కడ తక్కువ కాకుండా తమ ప్రస్థానాన్ని ముందుకు తీసుకెళుతున్నారని ఎంవి మధుసూదన్ తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలంతా వేడుక చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. అందుకే మహిళలను గౌరవంగా సన్మానించుకోవడం మనందరి కర్త వ్యం అని తెలిపారు. ఉద్యోగులైన మహిళలు తమ విధుల్లో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణం గా ప్రజలకు నిస్వార్థమైన సేవలు చేసి మంచి పేరు తెచ్చుకొని రాబోవు రోజుల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులుగా కీర్తిని సంపాదించుకోవాలని కోరారు. ప్రభుత్వం చేత అభినందనలు అందుకోవాలని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుం డాలని ఆయన కోరారు. కార్యాలయంలో మహి ళా ఉద్యోగులు చురుకుగా పాల్గొని ప్రజలకు సేవ చేయాలని కోరినారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారిణి అనిత శ్రీ, అపర్ణ, మహిళా సిబ్బంది నాగమణి, పార్వతి, సరిత, రచన, కుమారి, హసీనా, వెన్నెల, గార్డెన్ ఉద్యోగులను, కార్మికుల ను సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కార్యాల య సిబ్బంది గురునారాయణ, కామేశ్వర రావు, ఖలీల్ పాషా, జహీర్, సిలర్, లక్ష్మణ్‌పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్‌కు బడ్జెట్లో 10 వేల కోట్లు కేటాయించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



వైరా టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా లో 4,15,621 ఎకరాల కు సాగునీటిని మరో 3,89,366 ఎకరాలను స్థిరీకరించడానికి చెపట్టిన సీతారామ ప్రాజెక్ట్ ను పూర్తి చేయుటకు కేంద్ర సాంకేతిక సలహా మండలి అభ్యంతరాలను నివృ త్తి చేసి సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మ బ్యారేజి తక్షణమే పూర్తి చేయుటకు అవసరమైన 10 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్లో కేటాయింపులు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం వైరా మండలం గోల్లెన్ పాడ్ గ్రామంలో తెలంగాణ రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ గోదావరి జలాలు తరలింపు కోసం ఖమ్మం జిల్లా ప్రజలు అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఉంది అని అన్నారు. 2005 డిసెంబర్ 31 దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన జరిగిన నేటివరకు దుమ్ముగూడెం ప్రాజెక్ట్ పూర్తి కావడం లేదు అన్నారు, 2016లో కేసిఆర్ ప్రభుత్వం 2005 డిజైన్ మార్చి సీతారా మ ఎత్తిపోతల పథకం తోపాటు, సీతమ్మ బ్యారేజి నిర్మాణం కోసం డిజైన్ చేసి దానికి తగిన అంచా నాలు తయారు చేసిన కేంద్ర సంస్థలు అనుమ తులు అలస్యం తోపా టు నిధులు కేటా యింపులు పూర్తి స్థాయిలో చేయకపోవడం వల్ల సీతారామ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో ఉపయోగం లోకి రాలేదు అని తాత్కా లిక ఉపశమనం కల్గించే ప్రయత్నం కొన్ని మండ లాల్లో సాగు నీరు అందించేందుకు అవకాశం ఉందని అన్నారు, సీతారామ ప్రాజెక్టు భూ సేకరణ పూర్తి చేయలేదు, ప్రధాన కాలువలు నిర్మాణం లేదు, అండర్ టెనెల్ నిర్మాణం కావాలి, సాంకేతిక సలహా మండలి అనుమతుల సమస్య పరిష్కారం కావాలి వీటి తో పాటు రాష్ట్ర ప్రభుత్వం రానున్న బడ్జెట్లో 10 వేల కోట్ల రూపాయలు కేటాయిం చాలి అప్పుడు మాత్రమే ఖమ్మం జిల్లాలో పాలేరు కు గోదావరి జలాలు అనుసంధానం పూర్తి చేయుటకు అవకాశం ఉందని అన్నారు. గోదా వరి జలాలు తరలింపు లో కరువు మండలాలు, సాగు నీటి ప్రాజెక్టులు పరిధిలో లేని ప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, రైతు సంఘం సీనియర్ నాయకులు కొణెదన కోటేశ్వరరావు,నల్లమోతు వెంకటనారా యణ, వనమా చిన్న సత్యనారా యణ, అమం నేని వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు వెంపటి రాజా, కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాసరావు, రాజేంద్ర ప్రసాద్, ధర్మారావు, వడ్లమూడి మధు పాల్గొన్నారు.

# నిర్మాణం, పార్టీ విస్తృతికై కార్యాచరణ

- ప్రజాసమస్యలపై క్షేత్రస్థాయి పోరాటాలు
- సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో బాగం



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సంస్థాగత నిర్మాణం, పార్టీ విస్తృతికై కార్యాచరణ రూపొందిం చుకుని ముందుకు సాగాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ శతాబ్ది ఆవిర్భావ ఉత్సవాల నేపథ్యంలో పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు ఉండాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మంజిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జాగర్లమూడి రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ ఇది మహాసభల సంవత్సరమని ప్రజా సంఘాల మహాసభలతో పాటు పార్టీకి సంబంధించి శాఖ, మండల, జిల్లా మహాసభలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో ఏప్రిల్ 15 నాటికి గ్రామశాఖ మహాసభల ను పూర్తి చేయాలని ఆయన సూచించారు. గ్రామ శాఖ మహాసభల -సందర్భంగా ఉత్సాహపూరిత వాతావరణం నెలకొనేవిధంగా ఏర్పాట్లు చేయాల న్నారు. పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సభలు డిసెంబర్ 26న ఖమ్మంజిల్లాలో జరగనున్నాయని ఆయన తెలిపారు. 30 దేశాల నుంచి అంతర్జాతీ య ప్రతినిధులతో పాటు జాతీయ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనున్నారని ఈ సందర్భంగా లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిం చనున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి ఎదుగుదల దేశానికి ప్రమాదమన్న వాస్తవాన్ని గ్రహించాలని హేమంతరావు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో తాను ఇచ్చిన - వాగ్దానాలను అమలు చేయలేకపోతుంద ని ఆయన అభిప్రాయపడ్డారు. ఉచిత బస్సు మినహా మిగిలిన హామీలను సంపూర్ణంగా అమలు చేయడంలో లోపం ఉందన్నారు.

## మహిళల ముందడుగుతోనే సమానత్వం సాధికారత

- డాక్టర్ స్వర్ణ కుమారి , ఏవో తారా దేవి





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మహిళల ముందడుగుతూనే సమాజంలో మహిళలకు సమానత్వంతో పాటు వారి సాధికారత మవుతుందని ప్రముఖ స్త్రీ , ప్ర సూతి వైద్య నిపుణురాలు స్వర్ణ కుమారి , కామేపల్లి అగ్రికల్చర్ ఏవో తారా దేవి అన్నారు. శుక్రవారం స్థానిక హెూటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలులో వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా" రాజ్యాంగం బి బహుజన మహిళలు సాధికారత" అంశంపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. తొలుత తారా దేవి మాట్లాడుతూ మహిళలు అటే చిన్న చూపుగా భావించే సమాజంలో మనం అధైర్య పడకుండా ముందుకు సాగాలని సూచించారు. స్త్రీల ఉన్నతితోనే సమాజం కూడా ఎదుగుతుందన్నారు. మనం నిర్ణయించుకున్న బాటలో మన ముందుకు సాగినప్పుడే మనకు సమానత్వం , సాధికారత లభ్యమవుతుందన్నారు. డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ ఎలాంటి కష్టానికి నష్టానికి కుంగిపోకుండా ముందుకు సాగాలని , మహిళలలో అత్యధిక సంఖ్యలో బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధికి అభివృద్ధికి నోచుకోలేక పోతున్నారని , వీరు చదువు , ఆరోగ్యాలపై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. నేడు యుక్త వయసు నుండి ప్రౌఢ వయసు వరకు ఒక వైరస్ కారణంగా గర్భాశయ క్యాన్సర్ వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని నివారణకు మహిళలు టీకాలు వేసుకోవాలని కోరారు. మహిళలు లేని సమాజం ఉండదని , మహిళల వల్లనే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కనుక మహిళలు ధైర్యంతో ముందు అడుగులు వేయాలని తద్వారా సమాజంలో వారికి సమానత్వం , సాధికారత సిద్ధిస్తుంది అన్నారు. వీర నారీ మనుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అధ్యక్షత వహించి , మాట్లాడుతూ మహిళల సమగ్ర అభివృద్ధికి పాటుపడిన సావిత్రిబాయి పూలే రమాబాయి , పెళ్లి లలిత వంటి వీరనారీమణుల వారి స్ఫూర్తితో వారి ఆశ య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత వీరానారీమణుల చిత్రపటాలకు పూల మాలలు వేసి , నివాళు లు అర్పించారు. అనంతరం లంబాడీ హక్కుల పోరాట స మితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి ప్ర బానోతు బద్రు నాయక్ ను మహిళలు ఘనంగా సన్మానించారు. సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు బాణోతు త్రివేణి ప్రసంగించ గా కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జ్యోతి , కార్యదర్శి స్పందన , సహాయ కార్యదర్శి విజయ , అధికార ప్రతినిధి ఝాన్సీ , జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి , సలహాదారులు లక్ష్మి , గాయకుడు ,రచయిత ఫక్రుద్దీన్ , గాయకుడు పెద్దపాక విజయ్ , ఝాన్సీ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు జి. రవీందర్ , బానోతు వీరన్న , పెద్దపాక నాగభూషణం , నాగరాజు, రమేష్ , గౌరవ సలహాదారులు శ్రీదేవి , పి. రవి , భవాని , శ్రీదేవి , సరోజిని ,రమ్య , కృష్ణవేణి తదితరులు పాల్గొన గా ముఖ్య అతిథులు డా. స్వర్ణ కుమారి , తార దేవి తో పాటు ఇతర మహిళలను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి , మహిళ దినోత్సవ శుభాకాంక్షలు ప్రకటించారు.